




పటిష్ఠంగా ఎన్నికల నియమావళి అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిబంధనల మేరకు పటిష్ఠంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్‌కు సూచించారు. మంగళవారం అమరావతి నుంచి ఎన్నికల కోడ్ అమలు పై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై కేసులు నమోదు చేయాలని, సి విజిల్ ఆన్లైన్ పోర్టల్ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్ఠంగా అమలు చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు వివరించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పకడ్బందీగా జిల్లాలో అమలు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.




వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

వైసిపి, టిడిపిలకు రెబల్ బెడద..!

వైసిపి, టిడిపిలకు జిల్లాలో రెబల్ అభ్యర్థుల బెడద కనిపిస్తోంది. పార్టీ నమ్ముంచి మోసం చేసిందని కొందరు విమర్శలు గుప్పించిన పార్టీ నేతలు సర్దుబాటు చేశారు. ఈ నేపథ్యంలో కావలి నియోజకవర్గంలో టిడిపి నుంచి రెబల్స్ ఉండగా, ఉమ్మడి జిల్లాలోని వెంకటగిరిలో వైసిపికి రెబల్ దెబ్బ తగులుతోంది. ఎవరి ప్రభావం ఎంత ఉంటుందో చూడాలి. కోవూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని రెబల్స్‌ను సర్దుబాటు చేసి టిడిపి పదవులు కట్టబెట్టింది. రెండు పార్టీల పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలోకి.. - కావలి, వెంకటగిరిలో ఉత్కంఠ



మహీధర్‌రెడ్డి



విష్ణువర్ధన్‌రెడ్డి



పసుపులేటి సుధాకర్



మెట్టుకూరు ధనుంజయరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి సార్వత్రిక ఎన్నికల వేళ సీనియర్ నేతలు, ఆశావహులను నమ్ముకున్న నేతలకు టిడిపి, వైసిపి అధిష్టానం మొండిచేయి ఇచ్చింది. పార్టీని వ్యతిరేకించడం ఎందుకని భావించిన వ్యక్తులు సర్దుకున్నారు. తమ సత్తా ఏమిటో చూపించాలని భావిస్తోన్న నేతలు మాత్రం పోటీకి సై అంటున్నారు. కావలి నియోజకవర్గంలో పోటీ రసవత్తరంగా ఉంది. టిడిపికి అసమ్మతి బెడదతోపాటు, రెబల్ బెడద ఎక్కువగా కనిపిస్తోంది. టిడిపికి మొదటి నుంచి పనిచేస్తున్న నేతలను కాదని కొత్తవారికి అవకాశం ఇచ్చారు. మాలేపాటి సుబ్బానాయుడు ఇక్కడ ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తూ టికెట్ ఆశించినా , కావ్య కృష్ణారెడ్డి, పసుపులేటి సుధాకర్ కొత్తగా పార్టీలో చేరి టికెట్ ఆశించారు. మాజీ ఎంఎల్ఎ విష్ణువర్ధన్‌రెడ్డి టిడిపిలో ఉంటూ టికెట్‌కు ప్రయత్నం చేశారు. టిడిపి అధిష్టానం అన్ని లెక్కలు చూసి, కావ్య కృష్ణారెడ్డికి అవకాశం కల్పించారు. మాలేపాటి సుబ్బానాయుడు సర్దుకున్నా పసుపులేటి సుధాకర్, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిలు ఇండిపెండెంట్‌గా రంగంలోకి దిగుతున్నారు. ఇద్దరు నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ సత్తా చూపిస్తామంటున్నారు. ఈ వ్యవహారం టిడిపికి ఎంతమేరకు దెబ్బతీస్తుందో చూడాలి. ఉమ్మడి వెంకటగిరి నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించిన మాజీ డిసిసిబి ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డికి వైసిపి షాక్ ఇచ్చింది. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో మెట్టుకూరు ఇండిపెండెంట్‌గా పోటీచేయడానికి సిద్ధమవుతున్నారు. తన అనుచరులతో చర్చించి పోటీచేస్తానని నిర్ణయం తీసుకున్నారు. పార్టీ నేతలు ప్రయత్నాలు చేసినా తగ్గేది లేదంటున్నారు. కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి ఊగిసలాటలో ఉన్నారు. వైసిపికి దూరమైన ఆయన, టిడిపికి అంటీ అంటనట్లు ఉన్నారు. ఆయన అనుచరులు మాత్రం పోటీ చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. బుధవారం కందుకూరులో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించి వాయిదా వేశారు. ఆయన రెండు పార్టీలకు దూరంగా ఉంటారా ? ఇండిపెండెంట్‌గా పోటీచేస్తారా ? తేలాల్సి ఉంది. ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు, కోవూరు ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డిలు టికెట్లు ఆశించినా దక్కలేదు. తొలుత బొల్లినేని ఇండిపెండెంట్‌గా పోటీచేస్తానని ప్రకటించారు. చంద్రబాబు నాయుడు బుజ్జగించి, టిడిపి జాతీయ ఉపాధ్యక్ష పదవి కట్టబెట్టారు. కోవూరులో దినేష్‌రెడ్డి పోటీచేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ మెత్తపడ్డారు. ఆయనకు టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పదవి ఇచ్చారు. అనేక మంది టికెట్లు దక్కని నేతలు, వైసిపి, టిడిపిలలో లోపాలతో రగిలిపోతున్నారు. ఎన్నికల్లో ఏ మేరకు పనిచేస్తారో చూడాలి. కావలిలో టిడిపికి, వెంకటగిరిలో వైసిపికి రెబల్ అభ్యర్థులు సై అంటున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

లౌకికతత్వాన్ని కాపాడుకుందాం..!

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు: మత విద్వేషాలను రెచ్చగొడుతూ, ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న బిజెపి విధానాలను తిప్పికొట్టి లౌకికతత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న వార్డు పర్యటన కార్యక్రమాన్ని 54వ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ కాలనీ ప్రాంతంలోని సిపిఎం, సిపిఐ కాలనీల్లో సిపిఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ భగత్‌సింగ్ కాలనీ ఏర్పాటు చేయడంలో సిపిఎం ఎంతో కీలకభూమికను పోషించిందన్నారు. ఈ ప్రాంతంలో ప్రజాసమస్యల పరిషారానికి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించిన ఘనత సిపిఎంకు ఉందన్నారు. వరదలు సంభవించిన సమయంలో ఈ ప్రాంత ప్రజలకు పునరావాసం కలిగించడంలో, నష్టపరిహారం సాధన కోసం చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. ఈ కాలనీకి ఆనుకొని ఉన్న పెన్నానదికి రిటైన్మెంట్ పనులు పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు పం పిణీ చేసి మౌలిక వసతులు కల్పించాలని అనేక రకాలుగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జనార్ధన్ రెడ్డి కాలనీ ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని, అనేక సమస్యలు పరిష్కరించడంలో పార్టీ ప్రజల వెంట ఉండి సాధించామన్నారు. గతంలో ఇక్కడ కార్పొరేటర్ గా పోటీ చేసిన తనను ఈ కాలనీ ప్రజలు 1100 ఓట్ల మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజల కోసం కార్మికుల కోసం ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాటం చేస్తున్న వామపక్షాలు , కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర్ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు , జి నాగేశ్వరరావు, మూలం ప్రసాద్, డివైఎఫ్ఐ నాయకులు నరసింహా డివిజన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వేణు, జాఫర్, ప్రసాద్ పాల్గొన్నారు.



54వ డివిజన్‌లో పర్యటిస్తున్న సిపిఎం నాయకులు

భారత రాజ్యాంగం మహోన్నతమైనది..

ఎంఎల్‌సి లక్ష్మణ్‌రావు

ప్రజాశక్తి-నెల్లూరు :విఆర్ న్యాయ కళాశాల విద్యార్థులతో స్టూడెంట్స్ ఫెస్ట్ నిర్వహించారు. డాక్టర్ జెట్టి శేషారెడ్డి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి లక్ష్మణ రావు భారత రాజ్యాంగం మహోన్నతమైన దన్నారు. భారత రాజ్యాంగాన్ని నిశితంగా అర్థం చేసుకొని రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత భవిష్యత్తు న్యాయ వాదులైన న్యాయ విద్యార్థులపై ఉందని కొనియాడారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైకోర్టు ప్రముఖ న్యాయవాది, ఐలు న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజాన్ని అర్థం చేసుకొని అధ్యయనం చేయడం ద్వారా మంచి న్యాయవాదిగా స్థిరపడవచ్చు అన్నారు. ఇండియన్ పీనల్ కోడ్ సబ్జెక్ట్‌లోని వివరించారు. విలువలు పాటించే న్యాయవాదులుగా తయార వ్వాలన్నారు. లావిద్య పూర్తయిన తర్వాత పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సహకారం అందిస్తామన్నారు. న్యాయ వాదులు పచ్చా కిరణ్, గంప సుధీర్, వినేష్, విద్యార్థులు శివ, నరేష్, మణి, సుకుమార్, రవి, ప్రియ, ప్రణవి, సుధీర్, మోహన్, ఫణి, ఉమ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

బ్యాంకు అధికారులు నివేదిక అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో లక్ష రూపాయలు దాటిన నగదు లావాదేవీలపై బ్యాంక్ అధికారులు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి నారాయణన్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల సందర్భంగా బ్యాంకు అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేసిన నాటినుండి తరచుగా వారి ఖాతాలను పరిశీలించాలన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రదీప్, ఎన్నికల ఖర్చు మానిటరింగ్ నోడల్ ఆఫీసర్ విద్యాసాగర్, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని మోచర్ల దగ్గర జాతీయ రహదారిపై కారను లారీ ఢీకొన్న ప్రమాదంలో కారు డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి.హైవే మొబైల్ పోలీసులు కావలి ప్రభుత్వ వైద్యశాల కి క్షతగాత్రుడు బాలును తరలించారు. రెండు కాళ్లు విరిగిపోయినట్లు డాక్టర్లు గుర్తిం చారు. మం డలంలోని తెట్టు దగ్గర ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహన చోదకుడు రమణారెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. 108 అంబులెన్స్ ద్వారా కావలి ఆస్పత్రికి తరలించారు.ఈ రెండు వేర్వేరు ప్రమాదాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలింగ్ కేంద్రాలలో పరిశీలన

ప్రజాశక్తి -గుడ్లూరు : కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ఐదు పోలింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు రాబోయే ఎన్నికల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు పరిశీలించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తహశీల్దార్ రమణ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

పరీక్షా కేంద్రాలలో తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరులోని శ్రీ చైతన్య హైస్కూల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షల కేంద్రాలను డిప్యూటీ డిఇఒ శ్రీనివాసరావు, ఎంఇఒలు గోవర్ధన్, కె శ్రీనివాసులు మంగళవారం తనిఖీలు నిర్వహిం చారు. పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలని మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని పరీక్షలు నిర్వాహకుల అధి కారులను ఆదేశించారు. రెండు కేంద్రాల్లో 365 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉం డగా వివిధ కారణాల వల్ల 14 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

43 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లూరు : జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో భాగంగా మండలంలోని పూరేటిపల్లిలో వైద్య శిబిరం వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో 43 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 25 మందికి కళ్లద్దాలు అందజేశారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఆశా వర్కర్లు ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని పొట్లూరు దగ్గర ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొనడంతో పొట్లూరుకు చెందిన పొట్లూరి ముసలయ్య (50) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పొట్లూరు రమణయ్య తీవ్ర గాయాలు తగలడంతో 108 అంబులెన్స్ ద్వారా కావలి వైద్య కేంద్రానికి తరలించారు. మంగళవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన రమణయ్య పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

కోటిలింగం మృతికి నివాళి

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలం కరేడు గ్రామానికి చెందిన బడతల కోటిలింగం మంగళవారం తెల్లవారుజామున గుండెపోటు పోటుకు గురై మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి కోటిలింగం ఇంటికి వెళ్లి ఆయన భౌతిక గాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని ఆయన తెలిపారు.

పెయింటర్ల సంక్షేమానికి హామీ

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక వైసిపి కార్యాలయంలో కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్‌ని స్కంధపురి పెయింట్ యూనియన్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు రెక్కల కష్టం 'మీద ఆధారపడి జీవిస్తున్న ఆర్టిస్టులు, కాన్వాస్ పెయింటర్స్ ,గోడరాత , చిత్రకళాకారుల కుటుంబాలు అవస్థలు పడుతున్నారన్నారు. తమ సంక్షేమంపై దృష్టిసారించాలని సారించాలని కోరారు. దీనిపై ఎంఎల్ఎ బుర్రా స్పందిస్తూ అన్ని రకాల పెయింటర్ల సంక్షేమానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. ప్రెసిడెంట్ జమ్మలమడుగు రవి, కార్యదర్శి కంకణాల బ్రహ్మయ్య, మాలకొండయ్య,బిట్రా శ్రీను, దగ్గుమాటి నాగరాజు, బడుగు చిన్న రోజా బాబు, చిన్న బ్రహ్మయ్య, కరిముల్లా పాల్గొన్నారు.



స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ
:స్వేచ్ఛాయుత వాతా వరణంలో ఎన్నికలుజరగాలనిఅధికారులు నిష్పక్ష పాతంగా పని చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారా యణ సూచించారు. రానున్న పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్‌పై భారత ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పలు రాజకీయపార్టీల నేతలకు నెల్లూరు మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, మున్సిపల్ కమీషనర్ వికాస్ మర్మత్ ఆధ్వర్యంతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో టిడిపి శ్రేణులతో కలిసి నారాయణ హాజరయ్యారు. కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నారాయణ పలు సూచనలు చేశారు. అటు అధికారులు, ఇటు అన్నీ రాజకీయపార్టీల నేతలు సమన్వయంతో ఉండాలని, ఎక్కడ కూడా ఎటువంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.డిప్యూటీ మేయర్, టిడిపి నేత రూప్ కుమార్‌యాదవ్ మాట్లాడారు. మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ పాల్గొన్నారు.

రాజేష్‌తో 'ఇంటూరి' మంతనాలు..!

ప్రజాశక్తి-కందుకూరు
టిడిపి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూ రాజేష్ తో సయోధ్యకు కందుకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మరోసారి ప్రయత్నాలు ప్రారంభించారు. మంగళ వారం కందుకూరులోని ఇంటూరి రాజేష్ కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నాగేశ్వరరావు వెళ్లారు. ఇంటూరి రాజేష్ సోమవారం తన అనుచరులు అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంటూరి నాగేశ్వరరావు రాజేష్ కార్యాలయానికి



ఇంటూరి నాగేశ్వరరావు

వెళ్లడం ప్రాధాన్యత సంత రించుకుంది. టిడిపి టికెట్ పై పోటీ చేస్తున్న నాగేశ్వం రావు రాజేష్ మద్దతు కోసం కలిసినట్లు తెలిసింది.వీరిద్దరిది ఒకే ఊరు బడేవారి పాలెం. ఇద్దరు దాయా దులు కూడా. ఈ సందర్భంగా రాజేష్ తాను తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా ఎక్కడ పని చేయడం లేదని, నష్టం కలిగించినని కూడా



ఇంటూరి రాజేష్

చెప్పినట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీ అధిష్టానం తో మాట్లాడాలని రాజేష్ అభిప్రాయపడుతున్నట్లు తెలిసింది. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో రాజేష్ ను మాట్లాడించేందుకు ప్రయత్నాలు ప్రారంభిం చినట్లు తెలిసింది. రాజేష్ కార్యాలయానికి వెళ్లిన వారిలో ఇంటూరి నాగేశ్వరరావు తో పాటు చల్లా శ్రీనివాసరావు, నార్నే రోశయ్య ,దామా మల్లేశ్వరరావు,గుళ్ళా సుధాకర్,వున్నం వీరాస్వామి తదితరులు ఉన్నారు.

దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : వ్య.కా.సం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :
దాడి కేసు విషయంలో న్యాయం చేయాలని కోరెందుకు వెళ్లిన తనపై దౌర్జన్యానికి పాల్పడిన పోలీసులపై చర్య లు తీసుకోవాలని వ్యవసాయ కార్మి క సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కాల్తిరెడ్డి రమణమ్మ తహశీల్దార్‌కు వి జ్ఞప్తి చేశారు. మండలం నరు కూరు గ్రామంలో కాపురముంటున్న తన మనుమడు పచ్చా రాజేష్ పై అదే గ్రామానికి చెందిన కొణతం సిద్ధయ్య, అయన అనుచరులు ఇంటిపైకి వెళ్లి దాడిచేశారన్నారు. ఈ విషయమై పోలీస్టేసన్‌లో కేసు పె ట్టినట్లు రమణమ్మ ఫిర్యా దులో పేర్కొన్నారు. అయితే ఎస్ఐ తాను పె ట్టిన కేసు గురించి పట్టిం చుకోకపోగా తన మనవడు రాజేష్ పై దాడి చేసి న వారికి మద్దతుగా నిలబడి తన మనమడిపై కేసు పెట్టి కోర్టులకు తి ప్పుతున్నారని తెలిపారు.ఈ నెల 5వ తేదీ రాజేష్ పె యింట్ పనులు చేసుకొని వస్తూ ఉం డగా దారికాచి సిద్ధయ్య, మోచర్లవెం కటరమణయ్య, బాబు, వినోద్, గల్లా విజయకుమార్ మరి కొంతమంది దాడిచేసి హ త్యాయత్నానికి పాల్పడ్డారని, ఈ ఘ టనపై పెట్టిన కేసును కూడా ఎస్ఐ పట్టించుకోకపోవడంతో సమస్యను పోలీసు ఉన్నతధికారుల దష్టికి తీ సుకెళ్లినట్లు రమణమ్మ తెలిపారు. సిఐ సూచన మేరకు ఎస్ఐని ఈ నెల 12వ తేదీన కలిసినట్లు తెలిపారు. ఎస్ఐ తాను పెట్టిన కేసు గురించి పట్టించుకోకుంతనపై దా డి చేసేందుకు ప్రయత్నించాడని, కానిస్టేబుల్ మాల్యాద్రి తనను కొట్టేం దుకు చేయి ఎత్తారని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య అడ్డుకున్నట్లు తెలిపారు.

వేతన సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు :ఉద్యోగుల వేతన సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిఫ్‌డబ్ల్యూ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య కు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఎంప్లాయీస్ (సిఐటియు) జిల్లా కమిటీ వినతిపత్రం అందజేసింది. మంగళవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని డిఎంఅండ్‌హెచ్‌ఓ ఛాంబర్‌లో ఉద్యోగ సంఘం నాయకులు కలిసి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సాయితేజ, రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్.ఖాజా మస్తాన్ , సెకండ్ ఏఎన్ఎం యూనియన్ నాయకురాలు శ్యామల ,ఇతర నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణంలోని 26వ వార్డు తానికొండ వారి కొష్టాలు, ఐ ఎన్ ఆర్ గార్డెన్స్ లో టిడిపి ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ, ఆయన సతీమణి సౌజన్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారని సౌజన్య తెలిపారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారని తెలిపారువార్డు అధ్యక్షుడు రత్తయ్య, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పట్టణ మహిళా కమిటీ నాయకులు వార్డు మహిళలు, స్థానిక నాయకులు మద్రిపూడి మల్లికార్జున, వెంకటరమణయ్య, కేశినేని రమేష్ చెన్నారెడ్డి, దత్తు, తానికొండ గంగయ్య, మందాడి మనోజ్ కుమార్, కొచ్చర్ల శ్రీను, సంగా పాండురంగారావు, ఉన్నం కొండలరావు, పొన్నగంటి వెంకట్రావు, దామా రాంబాబు, కరీమున్నీసా పాల్గొన్నారు.



ఇద్దరు బాలికలకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : ఎదురుగా వస్తున్న ప్రొక్లెయినర్ తగిలి ఇద్దరు బాలికలకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని పోలినేని చెరువు చుండి గ్రామాల మధ్య ప్రధాన రహదారిలో మంగళవారం జరిగింది ఆ ప్రమాదంలో గరుగుపాలెం చెందిన చందన చైత్ర అనే ఇద్దరు బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి గరుకుపాలెంనుంచి ఇద్దరు బాలికలు వలేట వారిపాలెం హైస్కూల్ కు మోటార్ బైక్‌పై వస్తుండగా అదే సమయంలో చుండి నుంచి గరుకుపాలెం వెళ్తున్న ప్రొక్లెయినర్ వాహనాన్ని క్రాస్ చేసే చేస్తుండగా ఎదురుగా ఎదురుగా వస్తున్న బాలికలను తగిలింది ఆ ప్రమాదంలో ఇద్దరు బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి వారిని 108 వాహనంలో సిబ్బంది కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు.




టిడిపిలోకి ఆహ్వానిస్తున్న నీలం బ్రహ్మారెడ్డి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని తిమ్మారెడ్డిపాలెం పంచాయతీలోని సింగరపాలెం ఎస్‌సి కాలనీకి చెందిన 20 కుటుంబాలు వారు పనుల కోసం తెలంగాణలోని మెట్టుపల్లికి వలస వెళ్లి నివాసముంటున్న వారిని మంగళవారం మండల తెలుగుయువత మాజీ అధ్యక్షులు,క్లస్టర్ ఇన్‌చార్జ్ నీలం బ్రహ్మారెడ్డి కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశానికి మద్దతూ ఇవ్వాలని కోరారు. వీరు ప్రస్తుతం వైసిపిలో కొనసాగుతున్నారు. కందుకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు తమ మద్దతూ ఇస్తామని చెప్పారు .టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత మీకు అన్ని అవసరాలు తీరుస్తామని నీలం బ్రహ్మారెడ్డి వారికి చెప్పారుఅంద్రా ప్రసాద్,అంద్రా సుధాకర్,అంద్రా రవి,అంద్రా శ్రీను,జడ అశోక్,కాకి తిరుపాలు,డొక్క సైమన్,డొక్క జీవన్,గుంటుపల్లి వసంతరావు, కొండయ్య, సింగయ్య,మరికొంత మందిని బ్రహ్మారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

వలంటీర్లకు హెచ్చరికలు

ప్రజాశక్తి నెల్లూరు :రాజకీయ పార్టీల తరపున ఎన్నికల ప్రచారం లో పాల్గొనే వాలంటీర్లు,ప్రభుత్వం లో పనిచేసే వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసు కోవడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ హెచ్చరించారు. మంగళవారం కొన్ని పత్రికల్లో ప్రభుత్వం లో పనిచేసేవారు రాజకీయ పార్టీల ప్రచారంలో పాల్గొంటున్నారని ప్రచురితమైన వార్తలపై కలెక్టర్ స్పందించారు.వాలంటీర్లు, ఇతర ప్రభుత్వ శాఖలలో పని చేస్తూ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న వారిపై విచారణ విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని,అవసరమైతే కేసులు నమోదు చేయాలని సంభందిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి -పొదలకూరు
పొదలకూరులో మంగళవారం వైసిపి ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తానని తెలిపారు. కండలేరు ఎడమగట్టు కాలువ నుంచి ఒక్క మోటర్ తో నీళ్ళు అందిస్తున్నామని తెలిపారు. 60 శాతం లైనింగ్ పనులు పూర్తయినందు వల్ల నీళ్ళు బాగా ప్రవహిస్తున్నాయని, అందరికీ సక్రమంగా అందుతున్నాయని తెలిపారు.ఎన్నికల్లో ప్రజలు తమను ఆదరిస్తారని తెలిపారు. రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ కోనం బ్రహ్మయ్య, పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మల, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగబాబును కలిసిన అళహరి

ప్రజాశక్తి-కావలి



మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో నాగబాబును, తెనాలి పార్టీ కార్యాలయంలో పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మంగళవారం కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ కలిసి వారికి బొకే ఇచ్చి, కావలి నియోజకవర్గంలోజరుగుతున్న పరిణామాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడుగా తనను కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించి సుమారు 5 సంవత్సరాల నుండి పార్టీ నిర్దేశించిన ప్రతీ కార్యక్రమం తన సొంత డబ్బులతో నడపుకుంటూ, రైల్వే రోడ్డులో అయితేనేమి, ఇప్పుడు తుమ్మలపెంట రోడ్డులో అతిపెద్ద పార్టీ కార్యాలయం ఘనంగా ప్రారంభించినట్లు తెలియజేశారు.

'కొత్తపల్లి'లో ఎన్ఎస్ఎస్ వారోత్సవాలు

ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో విట్స్ ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధుకర్ ఆధ్వర్యంలో అనంతపురం జెఎన్‌టియు అనుబంధగా మంగళవారం నుంచి విట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వారోత్సవాలు వారం రోజులపాటు కొత్తపల్లి గ్రామంలో నిర్వహించారు. అందులో భాగంగా మొదటి రోజు గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 50మంది ఎన్ఎస్ఎస్ వాలంటరీలు గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో విట్స్ కళాశాల చైర్మన్ విద్యధర్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డి.ప్రత్యూష రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ దత్తాత్రేయ శర్మ, ఎన్ఎస్ఎస్ పాల్గొన్నారు.

అనిల్‌ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నరసరావుపేట వైసిపి పార్లమెంటరీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్‌ను ఇందుకూరుపేట వైసిపి సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్‌రెడ్డి కలిశారు. మంగళవారం వినుకొండ నియోజకవర్గంలోని వైసిపి కార్యాలయంలో గూడూరు ప్రభాకర్‌రెడ్డి ఆయన అనుచరులతో కలిసి అనిల్ కుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ కార్యాచరణ గురించి మాట్లాడారు. ఆయనవెంట వైసిపి నాయకులు కావాలి రవి కుమార్, తంబు వెంకటేశ్వర్లు, గుడి విజయకుమార్, మురళీ కృష్ణ, రఘురామయ్య, రూపకుమార్, శంకర్‌రెడ్డి తదితరులున్నారు.

పరీక్ష కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి-అనంతసాగరం



మండలంలోని రేవూరు గ్రామంలోని బాలికల వసతి గృహాన్ని, పరీక్ష కేంద్రాన్ని మంగళవారం డిప్యూటీ తహశీల్దార్ గిరీష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వసతులు గురించి వార్డెన్ మల్లేశ్వరుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్షకు విద్యార్థులు ఎంతమంది హాజరయ్యారని వివరాలను చీఫ్ డిపార్ట్‌మెంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట గ్రామ రెవెన్యూ అధికారి మీరావలి, తదితరులు పాల్గొన్నారు.

విరువూరులో 'ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-వరికుంటపాడు



మండలంలోని విరువూరులో రెండవ విడత ఆరోగ్య సురక్ష మంగళవారం ఎంపిడిఒ వెంకటకృష్ణ కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యశిబిరంలో వైద్య నిపుణులు 340మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారన్నారు. ఈ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మండల ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం వైద్యసేవలో ప్రజల ఇంటి వద్దకే తెచ్చిందన్నారు. కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'పల్లె మేలుకొలుపు'

ప్రజాశక్తి-కావలి : "పల్లె మేలు కొలుపు" కార్యక్రమంలో భాగంగా కావలి నియోజకవర్గంలోని కాలేరుగుంట 6వ వార్డులో జై భారత్ నేషనల్ పార్టీ కావలి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి నరేంద్ర ముప్పసాని పర్యటించారు. అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకోగా గత 5 సంవత్సరాలు స్థానికంగా ఉన్నా ఎటువంటి గుర్తింపు లేదని, ఓటర్ ఐడి, రేషన్ కార్డు, ఆధార్ కార్డు కూడా లేదని, ఉపాధి కూడా కరువైందని తెలిపారు. చెత్త సేకరించి దానిమీద వచ్చిన చిల్లరతో జీవనం సాగిస్తున్నామని ప్రజలు వివరించారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం జై భారత్ పార్టీ ఎప్పుడూ తోడుగా ఉంటుందని తెలియజేశారు.



ఎన్నికల విధులపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం నియోజకవర్గ నోడల్ అధికారి వెంకట్రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పలు సూచనలు సూచించారు. ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలతో మంచిగా మెలిగి ప్రశాంతంగా ఓటింగ్ జరిగే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ అధికారి శ్రీనివాసులు, సహాయక రిటర్నింగ్ అధికారి నెహ్రూ బాబు, తదితరులు పాల్గొన్నారు.

హోర్డింగ్‌లు తొలగింపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎస్ఎస్‌పేట మండలంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్, ఎన్‌టిఆర్, మండలంలో ఏర్పాటు చేసిన హోర్డింగులకు ముసుగులు వేశారు. హోర్డింగులపై ఉన్న వాటిని తొలగించారు. అదేవిధంగా అన్ని కార్యాలయంలో ఉన్న జగన్ ఫొటోలను సైతం అధికారులు తొలగించారు. మండలంలోని అంగన్‌వాడీ సెంటర్లో వస్తున్న బొమ్మలను సైతం అధికారులు తొలగించారు.

సామాన్యులకు భద్రత కరువు

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న కావ్యక్రిష్ణారెడ్డి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భద్రత కల్పించలేని అధికారులు సామాన్య ప్రజలకు రక్షణ కల్పిస్తారా అని కావలి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్న చిలకలూరిపేట ప్రజాగళం సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలని, సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లక్షలాది మంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతమన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బిజెపి - టిడిపి - జనసేన తొలి సభ విజయవంతమైనదన్నారు. ఎపి ప్రజల కష్టాలు తనకు తెలుసని వచ్చే ఐదేళ్లు ఎంతో కీలకమైనవి అని ప్రధానమంత్రి స్పష్టం చేశారని, ఎపి ప్రజలకు అండగా ఉంటానని తెలపడం జరిగిందన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడీలో అధికార వైసిపి నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశామన్నారు. ఎపి ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరిపేట సభ ద్వారా తెలుస్తుందని, ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపుచ్చారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పాటు అందులో పనిచేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారని విమర్శించారు.

పేదల కోసమే సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట



అభివాదం చేస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా, పేదల అభివృద్ధి కోసమే సంక్షేమ పాలన చేపట్టామని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చౌట భీమవరం, గుడిపాడు, రంగన్న పాడు, అబ్బాసాహెబ్ పేట, కొత్తపల్లి గ్రామాల్లో విజయీభవయాత్రను నిర్వహిం చారు. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికీ వద్దకు వెళ్లి ప్రభుత్వం నుంచి వారికి అందిన సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ జగనన్న ఆశీర్వదించా లని కోరుతూ విజయీభ యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రలాపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, వారే ముందుకు వచ్చి ఘన స్వాగతం పలుకుతూ పార్టీ విజయానికి కృషి చేస్తామని చెబుతుండడం ఆనందాన్ని కలిగించింద న్నారు. గత ఐదు సంవత్సరాల్లో ప్రతి సామాజిక వర్గం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఆ అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలను ఓటు అడిగే హక్కు వైసిపికే ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఏం చేశారో వివరించి అప్పుడు ఓట్లు అడగాలన్నారు. దళారులతో పనిలేకుండా నేరుగా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు అందేలా చేసిన మొట్టమొదటి నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని, దేశంలో ఇంత మంచి పద్ధతి క్కడా లేదన్నారు. జగనన్న అందించిన సంక్షేమాన్ని చూసిన ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారని, ఇప్పటి వరకు సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్లుగా ముఖ్యమంత్రి పనిచేశారని, ఎన్నికల్లో వైసిపిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత ఐదు సంవత్సరాల కాలంలో చౌటభీమవరం, గుడిపాడు పంచాయతీలలోని ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమాభివృద్ధి కోసం రూ.35 కోట్ల వరకు అందజేసినట్లు వివరించారు. చౌట భీమవరంలో డిబిటి, నాన్ డిబిటి పథకాల రూ.15.36కోట్లు అందజేసినట్లు, వైఎస్ఆర్ జలకళ పథకం ద్వారా 12 బోర్లు ఏర్పాటు చేశామని వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 12 అభివృద్ధి పనుల కోసం రూ.40లక్షలు అందించినట్లు, 409మంది రైతుల భూ సమస్యలను పరిష్కరించామన్నారు. గత ప్రభుత్వం ఇంత భారీస్థాయిలో ఏనాడు నిధులు అందజేయ లేదన్నారు. గుడిపాడు పంచాయతీలో సంక్షేమాభివృద్ధి కోసం రూ.14.07కోట్లు అందజేశామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40లక్షలు అందజేశామన్నారు. 21 బోర్ల ఏర్పాటు ద్వారా రూ.14. 70 లక్షలు అందచేశామని తెలిపారు. 209మంది రైతుల సమస్యలు పరిష్కరించి నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఆయా గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. సోమశిల ఉత్తరకాలువ నుండి పిడబ్ల్యాడి చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్, భూమి లేని పేదలకు భూపంపిణీతో పాటు తారురోడ్ల నిర్మాణాలు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు కోరిన విధంగా ఆర్‌ఒ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి టి.పందిల్లపల్లి రాజేశ్వరమ్మ, ఎంపిపి పద్మజ రెడ్డి, పందిపాడు వైసిపి నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పండిల్లపల్లి సుబ్బారెడ్డి, కన్వీనర్ రమేష్ రెడ్డి, కోఆప్షన్ సంధాని, యువజన నాయకుడు షౌకత్, శ్రీనివాసుల రెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు తదితరులున్నారు.

బిజెపివి మతతత్వ రాజకీయాలు

ప్రజాశక్తి-అనంతసాగరం



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

దేశంవ్యాప్తంగా బిజెపి నాయకులు మతతత్వ రాజకీయాలు చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శించారు. మండల కేంద్రంలోని నేషనల్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన సిపిఎం మండలస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినాటి నుండి తన మతతత్వ అజెండాను అమలు చేస్తూ దేశాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేసిందన్నారు. ప్రభుత్వం ఆదాని, అంబానీలకు ఊడిగం చేస్తూ దేశంలోని సామాన్య ప్రజానీకాన్ని కష్టాలపాలు చేస్తూ, రాష్ట్రాల హక్కులను ఫెడరల్ వ్యవస్థలను పూర్తిగా నాశనం చేస్తుందన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ రెండు రోజులు ముందు పౌరసత్వ సవరణ చట్టం సిఎఎను తీసుకొచ్చి ముస్లిం మైనార్టీలలో అభద్రతా భావాన్ని కలగజేసిందని విమర్శిం చారు. ఇలాంటి పార్టీతో టిడిపి, జనసేన పార్టీలు పొత్తు పెట్టుకోవడం దారుణమన్నారు. అనంతరం సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ ఈ పది సంవత్సరాల్లో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపికి ఏ విధంగా ప్రజలు ఓటు వేయరని తెలియజేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి కూటమికి మద్దతిస్తున్న పార్టీలను ఓడించి, వామపక్ష లౌకికవాద పార్టీలను గెలిపించాలని పిలుపు నిచ్చారు. జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మూలి వెంగయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, మంగళ పుల్లయ్య, మండల కమిటీ సభ్యులు అన్వర్ బాషా, వేము పెంచలయ్య డాక్టర్ సుబ్బ రాయుడు, సుధాకర్ ఉప్పలపాడు మస్తాన్, పెంచల నాయుడు, సత్తార్, షబ్బీర్, సంధాని, వెంకటేష్, పలు గ్రామాల పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని అనుమసముద్రం, ఎఎస్‌పేట గ్రామాలలో మంగళవారం పోలీస్, మిలటరీ దళాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంగళవారం ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ గ్రామాలలో మిలిటరీ దళాలు పోలీసులు కవాతులు నిర్వహిస్తుండడంతో ప్రజలు ఎంతో ఆనందంగా తిలకించారు. ఎక్కడో బార్డర్స్‌లో మిలటరీ క్యాంపులలో నిర్వహించే ఈ కవాతులు ఎఎస్‌పేటలో నిర్వహించడం ప్రజలను ఎంతో ఎంతగానో ఆకర్షించింది.

భార్య చేతిలో భర్త హతం

ప్రజాశక్తి-కోవూరు

భర్తను భార్య రోకలితో కొట్టి చంపిన ఘటన మంగళవారం కోవూరులోని బండారుమాన్యం ప్రాంతంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. బండారుమాన్యం ప్రాంతానికి చెందిన పి.అయ్యప్ప అనే వ్యక్తి ఫ్లెక్సీలు, కడుతూ 'రిక్షా లాగుతూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్ది కాలంగా భార్య దుర్గకు, అయ్యప్పకు వివాదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అయ్యప్ప.. రాజేశ్వరి అనే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి అయ్యప్ప, దుర్గ ఇరువురు మద్యం సేవించారు. ఈ నేపథ్యంలో ఇరువురి మధ్య మాటామాటా చోటు చేసుకున్నాయి. రాజేశ్వరీని ఇంటికి తీసుకురావాలని అయ్యప్ప గట్టిగా చెప్పడంతో రాజేశ్వరీని దుర్గ ఇంటికి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా వారి మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. దాంతో రాజేశ్వరి అక్కడి నుంచి ఇంటికి వెళ్లిపోయింది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అయ్యప్ప భార్యపై రోకలితో దాడి చేయబోయాడు. ఆ రోకలిని లాక్కొని దుర్గ అయ్యప్పపై నాలుగైదు చోట్ల దాడి చేసింది. దాంతో అయ్యప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు అయ్యప్ప సోదరుడు కోవూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సోదరుడి మృతిపై ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న రూరల్ డిఎస్‌పి వీరాంజనేయరెడ్డి, సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ రంగనాథ్ గౌడ్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి చుట్టుపక్కల వారితో మృతికి గల కారణాలు, వారిరువురి మధ్య ఉన్న సంబంధాలపై ఆరా తీశారు. మృతునికి పదేళ్ల బాలుడు, ఐదేళ్ల కుమార్తె ఉన్నారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలియజేశారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 703 పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వాటిలో 661పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ రకాల కారణాలతో 25పొగాకు బేళ్లను తిరస్కరించగా వీటిలో ఎన్ఎస్ 06ఎన్ బి03ఆర్ఆర్ 01సిఆర్ 15ఉన్నాయన్నారు. కాగా అధిక బరువుతో ఉన్న 15పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.230కాగా, కనిష్ఠ ధర రూ.220, సగటు ధర రూ.228.15 నమోదు అయిందని, వేలంలో 15మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

మెట్టప్రాంతంలో కళాశాలల స్థాపన

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న తాజుద్దీన్

మెట్టప్రాంతమైన నియోజకవర్గంలో పైసా ఆశించకుండా నవోదయ, డిగ్రీ కాలేజ్, వ్యవసాయ కళాశాలలను స్థాపించిన ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయం తథ్యమని జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల షేక్ తాజుద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి 40వేల మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి వదిలిన బాణమే రాజగోపాల్ రెడ్డి అన్నారు. మెట్టప్రాంతమైన నియోజకవర్గంలో పైసా ఆశించకుండా నవోదయ, డిగ్రీకాలేజీ, వ్యవసాయ కళాశాలలను స్థాపించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రక్ష అన్నారు. నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లినా ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారంటూ ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఓటర్లు చాలా తెలివైన వారని ఎప్పుడో అందించే సంక్షేమ పథకాల కన్నా, ఇప్పుడు అందించే సంక్షేమ పథకాల వైపే ఓటర్లు మొగ్గు చూపుతున్నారన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశీలన

ప్రజాశక్తి-సంగం



అధికారులకు సూచనలిస్తున్న దృశ్యం

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం జిల్లా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ అధికారి కన్నమనాయుడు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఎన్నికల కోడ్‌పై పలు సూచనలు చేశారు. కార్యాలయాల పరిసర ప్రాంతాల్లో రాజకీయ సంబంధించినవి ఏమీ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రతిఒక్కరూ ఎన్నికలకు కూడా అమలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా యువత ఓటు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శేషగిరిరావు, ఎంఇఒ జానకీ రామ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

415 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-అనంతసాగరం


మండలంలోని మినగల్లులో మంగళవారం ఆరోగ్య సురక్ష ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న 415 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్రావణి, విజయలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, తదితరులున్నారు.



పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట మండలంలోని అనుమసముద్రం చందలూరుపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం తహశీల్దార్ కె.రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 38 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు, 2024 సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకొని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస వసతులైన ఎలక్ట్రిసిటీ లైట్లు, ఫ్యాన్లు, తాగునీటి వసతి, టాయిలెట్లు తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



హిందీ పరీక్షకు 14మంది గైర్హాజరు

ప్రజాశక్తి-ఉదయగిరి

రెండవ రోజు హిందీ పరీక్షకు 14మంది గైర్హాజరైనట్లు ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం రెండవ రోజు నాలుగు సెంటర్లు 501మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షల రాయినుండగా 487మంది పరీక్షలకు హాజరైనట్లు 14మంది గైహాజరైనట్లు ఆయన తెలిపారు. ఉదయగిరి గవర్నమెంట్ హైస్కూల్లో 154మంది హిందీ పరీక్ష రాయండి 147మంది హాజరైనట్లు ఏడుగురు గైర్హాజరయ్యారు. గండిపాలెం జెడ్‌పి హైస్కూల్ రెండవ సెంటర్లో 109మంది విద్యార్థులు పరీక్షలు రాయండి 109మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గండిపాలెం గురుకుల పాఠశాల మూడవ సెంటర్లో 97మంది విద్యార్థులు విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా 95మంది మాత్రమే పరీక్షలకు హాజరయ్యారని ఇద్దరు గైర్హాజరయ్యారన్నారు. సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం నాల్గవ సెంటర్లో 141మంది హాజరు కావాల్సి ఉండగా 176మంది హాజరైనట్లు ఐదుగురు గైర్హాజరయ్యారన్నారు. రెండోరోజు పరీక్ష కేంద్రాల్లో జరిగే హిందీ పరీక్షలు పరిశీలనకు డిప్యూటీ తహశీల్దార్, ఎస్ఐ, డిఇఒ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారన్నారు.

'కాకర్ల'ను కలిసిన జెన్ని

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న టిడిపి నేత జెన్ని రమణయ్య

వింజమూరు మండలంలోని బొమ్మరాజు చెరువు సమీపంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను జెన్ని రమణయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దళితుల వ్యతిరేక వైసిపి ప్రభుత్వాన్ని ప్రతిఒక్కరూ సాగనంపేందుకు సిద్ధం కావాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటగిరి పరిశీలకులు జన్ని రమణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మెట్టప్రాంతంమైన ఉదయగిరి నియోజకవర్గానికి యువకుడు ఉత్సాహవంతుడు సేవకుడు విద్యావంతుడు కాకర్ల సురేష్ టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మొదటి జాబితాలోనే ప్రకటించడం శుభపరిణామమన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో మూడు పర్యాయాలు పోటీ చేసి ఒక పర్యాయం గెలిసిన మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు సేవలు జాతీయ స్థాయిలో ఉపయోగించుకోవాలన్నా కారణంతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ ఉపాధ్యక్ష పదవిని ఇచ్చి గౌరవించడం మనందరం గుర్తుంచుకోవాలన్నారు. కాకర్ల సురేష్ అనేక సేవా కార్యక్రమాలతో నియోజకవర్గంలో దూసుకుపోయారన్నారు. అటువంటి నాయకుడు నాయకత్వంలో పనిచేయడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. వైసిపి ప్రభుత్వం దళితుల వ్యతిరేక పార్టీ అని ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు దళితులంతా కంకణ బద్దులై టిడిపిని గెలిపించాలన్నారు. అనంతరం జలదంకి మండలం ఎనిమిది మంది యూనిట్ 47మంది క్లస్టర్ నాయకులతో బూతులు సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 15 వరకు ఎన్నికల కమిషన్ ఓట్లు చేర్పులకు అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని రానున్న 54 రోజులు కీలకమని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరు సుధీర్ బాబు ఎస్‌సిసెల్ కన్వీనర్ గంగపట్ల వెంగయ్య, కావలి చిన్న గంగపట్ల హాజరత్, శెట్టిపల్లి మధు, లక్ష్మణ్, కావలి ప్రభాకర్, తిరుపతయ్య పాల్గొన్నారు.



శానిటైజేషన్ చేపడుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శానిటైజేషన్

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతుల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ, విద్యార్థులు గౌరవరం గ్రామంలో స్పెషల్ క్యాంప్‌లో భాగంగా రెండోరోజు శానిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండోరోజు గ్రామంలోని పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, గుడి చుట్టూరు బ్లీచింగ్ చల్లారని, బావులలో క్లోరనైజేషన్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధిక, అంగన్‌వాడీ టీచర్ మల్లేశ్వరీ, సచివాలయం సిబ్బంది, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్‌మాలాద్రి ఆధ్వర్యంలో మంగళవారం గిరిప్రదర్శన ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి మాట్లాడుతూ మార్చి 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేసిందని, ఇతర రాష్ట్రాల నుండి బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకునేందుకు వస్తారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం కోసం రవాణా శాఖ వారు కావలి, నెల్లూరు నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారన, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ శీనానాయక్, కార్యనిర్వహణ అధికారి అరవ రాధాకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న చెంచలబాబు యాదవ్

21వ తేదీ గురువారం జరిగే టిడిపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పరిచయ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న యాదవ్ మూడు పార్టీల పొత్తు ఒక చారిత్రాత్మకమని వైసిపి నాయకులు ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతించాలని 17న జరిగిన చిలకలూరిపేట భారీ బహిరంగ సభకు తరలిన ప్రజలే నిదర్శనమన్నారు. 54 రోజులు గడువు ఉన్నందున నాయకులు కార్యకర్తలు సమిష్టిగా ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని, నిరంకుశ పాలన అందించిన వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు మాజీ ఎంఎల్ఎలు బొల్లినేని వెంకట రామారావు, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి పాల్గొంటారన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో 8 మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

THE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
MVOP No. 365/2019

Between :
Sagurthi Atchaiah .... Petitioner
And
A.Venkata Ramana, and 2 others .... Respondents

Respondent No.1 : Adusumilli Venkata Ramana, S/o Venkateswarlu, Hindu, aged about 34 years, R/o Peddireddi palli Village, Varikuntapadu Mandal, Nellore District, Dirver of Lorry No. AP27TY 0999.

పై నెంబరు MVOPలో ఒకటవ రెస్పాండెంట్ అయిన మీకు పై MVOP సమన్లు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు MVOP సంగతులు తెలియజేయ వలసినదిగా పై కోర్టువారు ఆదేశించియున్నారు. కావున ది. 01-04-2024 వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియ జేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 01-04-2024
ఇట్లు
వి.రాయప్ప, బి.ఎ.,బిఎల్.,
అడ్వకేట్,
విజయవాడ
ది.15-3-2024
మొఘల్‌రాజపురం, విజయవాడ.



సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

సబ్ స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పీడిసియల్)డైరెక్టర్ టెక్నికల్ యస్.వి. ఎస్.సుబ్బరాజు నెల్లూరు టౌన్ డివిజన్ పరిధిలోని ఆటో నగర్ సబ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఆయన సబ్ స్టేషన్ లోని పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ఎంత కెపాసిటీ ఉంది, ఇక్కడి నుండి ఎన్ని ఫీడర్లు ఉన్నాయో,ఏ ఏ ఫీడర్ లో ఎంత లోడ్ వస్తుందో తెలుసుకున్నారు. ఓవర్ లోడ్ ఫీడర్స్ ఏమైనా ఉన్నాయా అని తెలుసుకోవడం జరిగింది. అనంతరం సబ్ స్టేషన్ లోని పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం టౌన్ డివిజన్ అధికారులతో టౌన్ డివిజన్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఏ. సోమశేఖర్ రెడ్డి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, మధు సూధన్ రెడ్డి, కిరణ్ అసిస్టెంట్ ఇంజనీర్స్ ఉన్నారు.

క్షుద్ర పూజల కలకలం..

ప్రజాశక్తి -పొదలకూరు

: మండలంలోని తాటిపర్తి గ్రామంలో మంగళవారం ఉదయం క్షుద్ర పూజల కలకలం చెలరేగింది. క్షుద్ర పూజల అనవాళ్లు చూసి స్థానికులు భయభ్రాంతులకు గుర య్యారు. శాస్త్ర విజ్ఞానం రోజురోజుకూ అభివద్ధి చెందు తున్నా మూఢనమ్మకాలు ప్రజలను వెంటాడుతు న్నాయని మండల జన విజ్ఞాన వేదిక ప్రతి నిధులు పేర్కొన్నారు. క్షుద్ర పూజల గురించి ఎవరూ భయపడవద్దని సూచించారు.

వృద్ధురాలికి వైద్య సేవలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రాణాపాయ స్థితిలో పడివున్న ఓ అనాధ వృద్ధురాలి పట్ల ఓదార్యం చూపించి ఆదరించి మాన వత్వం చాటుకున్న ఉదంతమిది. వృద్ధు రాలు కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం బస్టాండ్ లో ప్రాణాపాయ స్థితిలో పడి ఉంది. . అత్యంత దీనావస్థలో ఉన్న ఆ వృద్ధురాలి సమా చారాన్ని స్నేహితుని ద్వారా తెలుసుకొన్న గండవరపు బుజ్జయ్య ఘటనా స్థలికి చేరుకున్నాను. స్థానికుల సహాయంతో ఆమెకు ఆహారం తినిపించారు. ఈ వద్దురాలిది తోటపల్లిగూడూరు మండలం పాతకోడూరు గ్రామానికి చెందిందని, ఈమెకు కొడుకు వున్నట్లు తెలుసుకొన్నారు. అనంతరం ఈ సమాచారాన్ని స్థానిక సచివాలయం పోలీసు దష్టికి కూడా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బుజ్జయ్యను పలువురు అభినందించారు.

పలువురు వైసిపికి రాజీనామా

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ :ఉప్పుటూరు సర్పంచ్ అంబటి వెంకట సుబ్బా రెడ్డి, ఉపసర్పంచ్ బెల్లంకొండ వెంకట రత్నం వైసిపికి రాజీనామా చేశారు. ఉప్పుటూరు గ్రామం లోని సర్పంచ్ అంబటి వెంకట సుబ్బారెడ్డి ఇంటికి టిడిపి నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డివెళ్లి మంతనాలు జరిపారు. టిడిపి లోకి ఆహ్వానిస్తు న్నట్లు ఆయన తెలి పారు. సానుకూలంగా స్పందించారని బుధవారం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో అనుచర వర్గం టిడిపిలో చేరుతున్నారన్నారు.

జనన సర్టిఫికెట్లు తప్పనిసరి

వలేటివారిపాలెం : బర్త్ సర్టిఫికెట్స్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నుంచి ఏడు రోజుల లోపల తీసుకోవాల్సిందేనని వైద్యాధికారి ఎన్ శ్రీని వాసులు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం మండల ప్రజలకు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

శిక్షణ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి పరిశీలన

ప్రజాశక్తి నెల్లూరు

నగర నియోజకవర్గం సార్వత్రిక ఎన్నికల సిబ్బంది శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ., పర్యవేక్షించారు. స్థానిక డి.కె. మహిళా కళాశాలలో శిక్షణ తరగతుల కేంద్రాన్ని అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శిక్షణకు సుమారు 570 మంది సిబ్బంది హాజరుకానున్నారని తెలిపారు. అదనపు కమిషనర్ శర్మద, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, టిపిఆర్ఓ ప్రసాద్, ఎస్.ఈ సంపత్ కుమార్, అర్బన్ తహశీల్దార్ వెంకటేశ్వర రావు, మేనేజర్ ఇనాయతుల్లా, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ.ప్రసాద్, డి.ఈలు, ఏ.ఈలు, ఎన్నికల డిటి లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళుతున్న రిటర్నింగ్ అధికారి

రైతులకు అధికారి సూచనలు

ప్రజాశక్తి -ఉలవపాడు

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కరేడు పంచాయతీ పరిధిలోని మామిడి తోటలలో పూత పిందెలను ఉద్యాన శాఖఅధికారి బి జ్యోతి పరిశీలించారు. మామిడి రైతులకు రైతు భరోసా కేంద్రంలో సస్యరక్షణ చరలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతు లకు తగు సూచనలు సలహాలు అంద జేశారు. మార్చి నెల కొరకు నెలాఖరుకు కోడిగుడ్డు సైజులో ఉన్న కాయలకు పండు తొడుగులను ఫుడ్ కావాల్సింది కట్టడం వలన పండు ఈగను నివారించుకోవచ్చు తెలిపారు. "తామర పురుగు" నివారణ "పండు ఈగ" నివారణ నివారించు కోవచ్చని ఆమె పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసా యం చేసే రైతులు పొంగా మియా గానుగ ద్రావణం 2. 5 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. తెలుపు, పసుపు, మరియు బులుగు, ఆటలను జిగురాటలు తామర ఉధతిక ఉన్నప్పుడు చెట్లకు ఒక్కోటి చెప్పు నా కూడా పెట్టుకొని నివారిం చుకోవచ్చు. పండు ఈగ నివారణ ఇది ఎక్కువగా మామిడి కాయలు పక్కువానికి వచ్చే దశలో ఎక్కువగా ఆశిస్తుంది. ఆ సమయంలో ఆకర్షగా బుట్టలు వాడటం వల్ల పండుగ నివారణ చేసుకో వచ్చును. బుట్టలతో మీదే రీజినల్ యుజినాల్, ఇదేల్ ఉప ఆల్కహార్ మలాదియన్ కలుపుకొని ఎకరాకు పది నుంచి పదిహేను తోటల్లో చెట్లకు వేలాడు తీయాలి. లింగా కర్షక బుట్టల కోసం నూజివీడు పరిశోధన కేంద్రం కూడా సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు రైతులు ు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు 15 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :

మండలంలోని తోటపల్లి గూ డూరు, చెన్నపల్లెపాలెం, చిన్నచె రుకూరు హైస్కూల్లలో ఏ ర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో ఈ నె ల 19వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం మంగళవారం జరిగిన పరీక్షకు 542 మంది విద్యార్థులు కావా ల్సి ఉండగా వారిలో 15 మంది విద్యార్థులు గైర్హాజరై నట్లు మండల విద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి మంగళ వారం తెలి పారు. ఎటువంటి అవాంఛనియ ఘ టనలకు అవకాశం లేకు ండా పరీక్ష లు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ స్పష్టం చేశారు. . విద్యా ర్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ప్రశాంత వాతావరణంలో ప దవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న ట్లు ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి తెలి పారు.

వైసిపి ఇంటింటి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బుర్రా మధుసూధన్ యాదవ్

ప్రజాశక్తి-కందుకూరు

జగనన్న ప్రభుత్వంలో ప్రతి అడుగు ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగుతోంది అని యస్సీ ,యస్టీ ,బిసి, మైనారిటీ ప్రజల పక్షాన నిలిచిన పరిపాలన మరలా రావాలి అంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మీ సేవకు వచ్చిన నన్ను పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి ని గెలిపించాలని బుర్రా మధుసూదన యాదవ్ కోరారు. స్థానిక ఉప్పు చెరువు 3వ వార్డు నందు జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రజలతో మాట్లాడారు. వార్డులో విస్తతంగా పర్యటిస్తూ ప్రతి ఓటర్నీ కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించారు. ఉప్పు చెరువు లోని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పూల వర్షం కురిపిస్తూ, బాణాసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు. బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రతి ఇంటి వద్ద ఆగుతూ ప్రతి ఒక్కరినీ పరామర్శిస్తూ ఆద్యంతం ఉత్సాహంగా ప్రచారం లో పాల్గొన్నారు. లబ్దిదారుల మోములో కనపడుతున్న సంతోషం వైయస్సార్ సిపి గెలుపుకు ఢోకా లేదని అనిపించింది స్తుందని అని అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జిల్లా నాయకులు డిసిహెచ్ మాలకొండయ్య సచివాలయం కన్వీనర్లు పెయ్యల వెంకట రమణయ్య, తలారి ప్రసన్న కుమారి,పి. పరిశుద్ధ రావు,నగళ్ళ నారయ్య, షేక్ మస్తాన్ వలీ,గణేషం గంగిరెడ్డి, సంఘా నరశింహం ,షేక్ బికారి , బిరుదుల సంధ్యారాణి, కామాక్షి నాయుడు , ఉచ్చులూరి రవీంద్ర,సూరపోగు రాజశేఖర్, నాగూర్, శివకష్ణ,యడ్లమాధవరెడ్డి , శ్రీరామ కుమార్ స్వామి , ఆలూరి సుందర రావు, జి. మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ వైద్యులు డాక్టరు ఎం.వి.రమణయ్య

పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఈహెచ్ఎస్ కింద అన్ని వైద్యశాలల్లో చికిత్సలు నిర్వహించుకొనే అవకాశం కల్పించాలని, అదే సమయంలో వైద్య ఖర్చులుకు అందజేస్తున్న రూ.2 లక్షల నగదును రూ.5 లక్షలకు ప్రభుత్వం పెంపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్ల రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 14వ తేదిన గుంటూరులో నిర్వహించిన వార్షిక సర్వ సభ్య సమావేశం వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎ.రమణయ్యను ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకోవడం సంతోషకర మన్నారు. అనంతరం నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సేవలను సభ్యులకు వివరించారు. అనంతరం డాక్టరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల సీనియర్ వైద్యులు డాక్టరు ఎం.వి.రమణయ్య వేసవి కాలంలో వృద్ధులు తమ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదే విధంగా మధుమేహ వ్యాధి లక్షణాలు, రకాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు ఎన్.శ్రీనాద్, కోశాధికారి జె.హజరత్తయ్య, ఉపాధ్యక్షులు వి.వీరేంద్రనాథ్, ఎస్కె ఖాసీం, సంయుక్త కార్యదర్శి కె.సుబ్బారావు, టెక్నికల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్లపైకి పశువులను తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి -నెల్లూరు

నగర వ్యాప్తంగా ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం, వాకర్స్ రోడ్డు, మూలాపేట తదితర ప్రాంతాల్లో సంచరిస్తున్న పశువులను కల్లూరుపల్లి గోశాలకు మంగళవారం తరలించారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజనుల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఆయన పర్యవేక్షించారు.

నేటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లావ్యాప్తంగా నేటి నుంచి జొన్న, మొక్కజొన్న సేకరణకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు మేరకు జొన్న పంట ఒక క్వింటాకు రూ.3180, మొక్కజొన్న పంట క్వింటాకు రూ. 2090 కనీస మద్దతు ధరగా ప్రకటించినట్లు తెలిపారు. మార్క్ ఫెడ్ డిఎం పవన్ కుమార్, డిఆర్ డిఎ పి డి సాంబ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డి సి ఓ సుధా భారతి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎం.ఎస్.ఆర్. స్పాస్టిక్స్ సెంటర్ నందు మెడికల్ క్యాంపు నిర్వహించారు. మంగళవారం ఏర్పాటు చేసిన వైద్యశిభిరంలో ఎం.ఎస్.సి. బి.ఎన్ .ఆర్. హోమియో హాస్పిటల్ డా. వై.శ్రీనివాసరావు, బి.హెచ్.ఎం.ఎస్. వారి బందంతో స్పా స్టిక్స్ సెంటర్ కు విచ్చేసి దాదాపు 65 మంది మానసిక వికలాంగులైన పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంసీ మెంబ అడ్వైజర్ దాసరి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ మస్తానయ్య, కోక న్వీనర్ ఎన్.బలరామయ్య నాయుడు, ప్రిన్సిపాల్ పి.గురునాథరావు హాజరయ్యారు.